# మేకార్తి దినపత్రిక

PRGI NO: TGTEL/25/A2356

ఆదివారం 17-05-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 255 | WWW.MEKARTHI DINAPATRIKA.COM



జర్నలిస్టులకు ఆహ్వానం

నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో

అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు

జర్నలిస్టులు కావలెను

సంప్రదించాల్సిన నెంబర్స్

9014726022,6302041083


## సీఎం రేవంత్ రెడ్డి మరోమారు సంచలన వ్యాఖ్యలు

# 2034 వరకు నేనే ముఖ్యమంత్రిని

- ఆ తరవాత జాతీయ రాజకీయాల్లోకి వెళతా
- రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యంగా పనిచేస్తా
- రాహుల్ తరవాత సెకండ్ ప్లేస్ ఆక్రమిస్తా
- సిఎం రేవంత్ రెడ్డి మరోమారు సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, మే 23: 2034 వరకు తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని, ఆ తరవాత జాతీయ రాజకీయాల్లోకి వెళతానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే తన లక్ష్యమని చెప్పారు.

**రాహుల్ తరవాత తాను జాతీయ రాజకీయాల్లో సెకండ్ ప్లేస్‌ను ఆక్రమిస్తానని సంచలన వ్యాఖ్యలు చేశారు.**



2లో

> "రాహుల్‌ను ప్రధానిని చేయడమే నా లక్ష్యం, ఆ తరువాత సెకండ్ ప్లేస్ ఆక్రమిస్తా"
> – సీఎం రేవంత్ రెడ్డి

# రైతులకు శుభవార్త..

## మే 26న కేరళను తాకనున్న నైరుతి రుతుపవనాలు



2లో..

- దేశ ప్రజలకు చల్లని కబురు చెప్పిన ఐఎండీ
- మే 26న కేరళను తాకనున్న నైరుతి రుతుపవనాలు
- సాధారణం కంటే ఐదు రోజుల ముందే ఎంట్రీ అవకాశం
- వ్యవసాయం, ఆర్థిక వ్యవస్థకు రుతుపవనాలే జీవనాడి
- ఎల్‌నినో ప్రభావంపై వాతావరణ నిపుణుల ఆందోళన
- జూన్--జులైలో సాధారణ వర్షాలు కురిసే సూచనలు
- ఆగస్టు--సెప్టెంబర్‌లో వర్షపాతంపై ప్రభావం అవకాశం

## ప్రశాంతి నిలయం దర్శించుకున్న లోకేశ్

శ్రీ సత్యసాయి జిల్లాలో మంత్రి నారా లోకేశ్ రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. శుక్రవారం ఉదయం పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయాన్ని మంత్రి సందర్శించారు. ప్రశాంతి నిలయంలో లోకేశ్‌కు సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ నిర్వాహకులు స్వాగతం పలికారు. అనంతరం సాయి కుల్వంత్ మందిరంలోని శ్రీ భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, టీడీపీ స్టేట్ మీడియా కోఆర్డినేట్ రాష్ట్ర కార్యదర్శి బి.వి రాముడు తదితరులు పాల్గొన్నారు. పుట్టపర్తిలో అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్ క్రాఫ్ట్(ఏఎంసీఏ) తయారీ కేంద్రానికి శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొననున్నారు. పేజి 2లో ▶



## ప్రధాని మోదీ పిలుపు.. సుప్రీంకోర్టు పొదుపు చర్యలు



పశ్చిమాసియాలో సంక్షోభం కారణంగా ఇంధనం వాడకాన్ని తగ్గించుకోవాలని దేశ ప్రజలకు ప్రధాని మోదీ సూచించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సుప్రీం కోర్టు కూడా పొదుపు చర్యలు చేపట్టింది. వారానికి రెండు రోజులు (సోమ, శుక్రవారం) పూర్తి స్థాయిలో వర్చువల్ విధానంలో విచారణ జరపాలని నిర్ణయించింది. అంతేకాదు, మంగళవారం నుంచి గురువారం వరకు హైబ్రిడ్ విధానంలో విచారణ చేపడతామని, కక్షిదారులు వీలును బట్టి ఎలాగైనా పాల్గొనవచ్చని పేర్కొంది. ఈ మేరకు సుప్రీం కోర్టు రిజిస్ట్రీ సర్క్యులర్ జారీ చేసింది. పేజి 2లో ▶

## ఎన్నికలు కాగానే పెట్రోల్ ధరలు పెంచారు

### మోడీ వైఫల్యానికి ఇది నిదర్శనం
### మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శ



## భార్యతో విభేదాలు.. నాలుగేళ్ల కుమార్తెను బావిలో పడేసిన తండ్రి



కోరుకొండ: తూర్పు గోదావరి జిల్లా కోరుకొండ మండలంలో దారుణం చోటుచేసుకుంది. భార్యపై కోపంతో కుమార్తెను కడతేర్చాడు ఓ కర్కశ తండ్రి. కోరుకొండ మండలంలోని గాదరాడకు చెందిన రామవరపు రాజు, నీలిమ దంపతుల మధ్య గత కొంత కాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో భార్యపై కోపంతో.. తన రెండో కుమార్తె లహరి (4)ని బావిలో పడేసి హత్య చేశాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని చిన్నారి మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కోరుకొండ పోలీసులు తెలిపారు. పేజి 2లో ▶

## ఘోరం: ముంబయి మాఫియాలో చేరేందుకు తల్లిని కిరాతకంగా చంపేసి..



రాజాం గ్రామీణం: నవ మాసాలు మోసి అల్లారు ముద్దుగా పెంచుకున్న కుమారుడే ఆ తల్లిపాలిట శాపంగా మారాడు. 'అలవాట్లు మార్చుకో.. క్రమశిక్షణతో బతుకు.. బాగా చదువుకో..' అని చెప్పిన తల్లి మాటలు ఆ కుమారుడికి రుచించలేదు. పేజి 2లో ▶

## భోజ్‌శాల ఆలయం హిందువులదే:

### మధ్యప్రదేశ్ హైకోర్టు కీలక తీర్పు



2లో..

## పెట్టుబడుల ఆకర్షణతో యువతకు ఉపాధి అవకాశాలు: శ్రీధర్‌బాబు



సంగారెడ్డి: పెట్టుబడుల ఆకర్షణ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. సంగారెడ్డి జిల్లా తోగర్‌పల్లిలో కేజేఎస్ పరిశ్రమకు మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో శ్రీధర్‌బాబు మాట్లాడారు. "పరిశ్రమలు, పెట్టుబడుల కోసం పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నాం. జహీరాబాద్‌లో నిమ్జ్ మాన్యుఫ్యాకర్చింగ్ జోన్ కోసం ఇప్పటికే చర్యలు చేపట్టాం. ఈ ప్రాంతాన్ని పారిశ్రామిక కారిడార్‌గా ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాం. యువత నైపుణ్యాలు మెరుగుపర్చి రాష్ట్రాన్ని శక్తిమంతంగా మార్చేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నాం" అని శ్రీధర్‌బాబు వివరించారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర పక్రియ

- జూన్ 2న ఆదిలాబాద్ నుంచి రెండో విడత ప్రారంభం
- గూడులేని ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు
- జాయింట్ సర్వే తో భూ సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం
- పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి






పేద కుటుంబానికి సొంత ఇల్లు అనేది కేవలం నివాసం మాత్రమే కాదని, అది వారి ఆత్మగౌరవానికి, భద్రమైన భవిష్యత్తుకు ప్రతీకని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంతరెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరును నిరంతరం కొనసాగించే పక్రియగా చేపట్టిందన్నారు. గూడులేని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు సమకూర్చడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇవ్వని విధంగా ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో పేదల ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి తెలంగాణా ప్రభుత్వం దేశానికి తలమానికంగా నిలిచిందన్నారు. రెవెన్యూ, హౌసింగ్ అంశాలపై జిల్లాల వారీగా ప్రజా ప్రతినిధులతో నిర్వహిస్తున్న సమావేశాల్లో భాగంగా శుక్రవారం నాడు హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలకు చెందిన ఇన్ ఛార్జి మంత్రులు, జిల్లా మంత్రులు,

పేజి 2లో ▶

# కృత్రిమ మేధస్సు తోనే మానవజాతి పురోగతి .

మేకార్తి దినపత్రిక మే 16 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యా వారోత్సవాలలో భాగంగా 6 వ రోజు కృత్రిమ మేధస్సు మరియు ఆవిష్కరణ అనే అంశం పై కార్యక్రమాన్ని నిర్వహించారు."భవిష్యత్తు మొత్తం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చుట్టూనే తిరుగుతుంది. విద్యార్థులు ఈ సాంకేతికతను అందిపుచ్చుకున్నప్పుడే ప్రపంచస్థాయిలో రాణించగలరు," అని కళాశాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల చేర్యాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే ప్రణీత పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, కృత్రిమ మేధస్సు అనేది కేవలం కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు మాత్రమే కాదని, ఆర్ట్స్, కామర్స్, మరియు సైన్స్ వంటి అన్ని విభాగాల విద్యార్థులకు ఇది ఒక అత్యవసర సాధనమని తెలిపారు. వల్ల కలిగే ప్రయోజనాలను ఈ క్రింది విధంగా వివరించారు:

### 1. విద్యా రంగంలో విప్లవం:

ఆధారిత లెర్నింగ్ టూల్స్ (ఉదాహరణకు విద్యార్థులకు వ్యక్తిగత ట్యూటర్లలా పనిచేస్తాయని, క్లిష్టమైన అంశాలను సులభంగా అర్థం చేసుకోవడానికి ఇవి ఎంతో తోడ్పడతాయని వివరించారు.

### 2. ఉపాధి అవకాశాలు – సరికొత్త దారి:

భవిష్యత్తులో చాలా ఉద్యోగాలుతో ముడిపడి ఉంటాయని, అందుకే విద్యార్థులు 'లిటరసీ' ( పరిజ్ఞానం) కలిగి ఉండటం తప్పనిసరని హెచ్చరించారు. డేటా అనలిటిక్స్, మెషిన్ లెర్నింగ్ మరియు ప్రాంప్ట్ ఇంజనీరింగ్ వంటి విభాగాల్లో లక్షలాది అవకాశాలు వేచి ఉన్నాయని తెలిపారు.

### 3. దైనందిన జీవితంలో

మనం వాడుతున్న స్మార్ట్ ఫోన్లు, గూగుల్ మ్యాప్స్ నుండి మొదలుకొని వైద్య రంగంలో వ్యాధుల నిర్ధారణ వరకు ాౡ× కీలక పాత్ర పోషిస్తోందని, ఈ సాంకేతికతను మానవ కళ్యాణం కోసం ఎలా వాడాలో విద్యార్థులు



నేర్చుకోవాలని పిలుపునిచ్చారు.

### 4. నైతికత మరియు బాధ్యత

సాంకేతికత ఎంత పెరిగినా, దాన్ని బాధ్యతాయుతంగా వాడాలని, వల్ల తలెత్తే డిజిటల్ భద్రత మరియు ప్రైవసీ వంటి అంశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. భారతదేశం గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా ఎదగాలంటే విద్యార్థులు సాంకేతికతను తమ ఆయుధంగా మార్చుకోవాలి. డిజిటల్ లెర్నింగ్ అనేది కేవలం ఇంటర్నెట్ వినియోగం కాదు, అది జ్ఞాన సముపార్జనలో ఒక నిరంతర ప్రక్రియ," డిజిటల్ లెర్నింగ్ యొక్క ఆవశ్యకతను కంప్యూటర్ విభాగాధిపతి దాసరి నరేష్ కుమార్ ఐదు కీలక విభాగాలలో వివరించారు:

### 1. సమయం మరియు దూరం అనే అడ్డంకులు లేని విద్య:

డిజిటల్ లెర్నింగ్ వల్ల విద్యార్థులు భౌగోళిక సరిహద్దులను దాటి విజ్ఞానాన్ని పొందవచ్చు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ విశ్వవిద్యాలయాల పాఠ్యాంశాలను మన గదిలోనే ఉండి చదువుకునే గొప్ప అవకాశం నేడు అందుబాటులో ఉంది. ఇది గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సైతం పట్టణ స్థాయి నాణ్యమైన విద్యను అందిస్తోంది.

### 2. నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి అవకాశాలు:

కేవలం డిగ్రీ పట్టా మాత్రమే ఉద్యోగాన్ని ఇవ్వదు. డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ ద్వారా సాఫ్ట్ స్కిల్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి సర్టిఫికేట్ కోర్సులను పూర్తి చేయడం ద్వారా విద్యార్థులు బహుళజాతి కంపెనీల్లో (వీచీజం) లక్షల రూపాయల వేతనంతో కూడిన ఉద్యోగాలను సాధించవచ్చని వారు తెలిపారు.

### 3. స్వయం అభ్యాసం

తరగతి గదిలో ఒక పాఠం ఒకసారి చెబితే మళ్ళీ వినే అవకాశం ఉండదు. కానీ డిజిటల్ లెర్నింగ్ లో విద్యార్థులు రికార్డ్ చేసిన వీడియోలను ఎన్నిసార్లయినా చూసి తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. ఇది విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది.

### 4. పర్యావరణ హితం – కాగిత రహిత విద్య:

డిజిటల్ నోట్స్ మరియు ఈ-బుక్స్ వాడటం వల్ల కాగితం వాడకం తగ్గి, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడవచ్చు. లక్షలాది రూపాయల విలువైన పుస్తకాలను విద్యార్థులు ఈ-లైబ్రరీ ద్వారా ఉచితంగా పొందే సదుపాయాన్ని కళాశాల కల్పిస్తోంది.

### 5. పరిశోధన మరియు ఆవిష్కరణలు:

డిజిటల్ మాధ్యమాల ద్వారా ప్రపంచవ్యాప్త పరిశోధనా పత్రాలను విశ్లేషించి, విద్యార్థులు సరికొత్త ఆవిష్కరణలు చేసే దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.మా కళాశాలలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా హై-స్పీడ్ 5+ ఇంటర్నెట్ సౌకర్యంతో కూడిన లి'స్మార్ట్ హబ్'లిను ప్రారంభించామని, విద్యార్థులు తమ ఖాళీ సమయంలో ఆన్‌లైన్ క్లాసులు వినేందుకు వీలుగా కంప్యూటర్ ల్యాబ్ అందుబాటులో ఉంచామని ప్రిన్సిపల్ వెల్లడించారు. అలాగే, ప్రతి నెలా ఒక 'డిజిటల్ స్కిల్ వర్క్ షాప్' నిర్వహిస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ కంప్యూటర్ విభాగ అధిపతి డి.నరేష్ కుమార్ ,కోఆర్డినేటర్ ఎన్.శ్రీనివాస్ , డా ఎస్. గంగయ్యా , ఎన్ . రజని, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులంతా తమ మొబైల్ ఫోన్లను వినోదం కోసం కాకుండా విజ్ఞానం కోసం వాడతామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

# అమ్మకు అక్షరమాల కార్యక్రమం.



మేకార్తి దినపత్రిక మే 16 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

మెప్మా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, మెప్మా వారి అద్వర్యం లో చేర్యాల పట్టణం లోని స్వయం సహాయక సంఘం లో ఉల్లాస్ (అమ్మకు అక్షర మాల )అనే కార్యక్రమము మాస్టర్ ట్రైనర్ లకి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఉల్లాస్ కార్యక్రమం ద్వారా చదువు కోలేని వారి ని గుర్తించి వారికి చదవటం, వ్రాయటం నేర్పించుటకై సమాఖ్య ఆర్ పి లకు, అధ్యక్షులకు, స్వచ్ఛంద వాలేంటీర్లకు శిక్షణ ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చైర్ పర్సన్ ముస్తాల అరుణ హాజరు అయి మాట్లాడుతూ పట్టణం లో ఉన్న అన్ని ంష్ట్రస్త్ర సభ్యులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకుని అందరూ చదవటము, వ్రాయటం నేర్చుకోవాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమనికి వైస్ ఛైర్ పర్సన్ మెడిశెట్టి ఉమారాణి , హన్మంతరెడ్డిాణ మెప్మా ుపీజ ముత్యాల రాజు ఆర్ పి లు సమాఖ్య అధ్యక్షులు వాలేంటీర్లు పాల్గొన్నారు

# మహిళలు స్వశక్తితో ఎదగాలి

**ఉచిత కుట్టుమిషన్ ముగింపు కార్యక్రమంలో కవి గాయకులు పిన్నింటి రత్నం పిలుపు .**

మేకార్తి దినపత్రిక మే 16 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.




కొమురవెల్లి మండలం ఐనాపూర్ గ్రామం 4 వ వార్డులో నిర్వహించిన మహిళా ఉచిత కుట్టు మిషన్ కేంద్రం ముగింపు సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కవి గాయకులు పిన్నిటి రత్నం కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ మహిళలు స్వసక్తితో ఎదగాలని మహిళా సాధికారతో సమాజంలో మంచి గౌరవంగా బ్రతకాలని తన కాళ్ళ మీద తాము ఆర్థికంగా ఎదగాలని కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యపడుతుందని కుట్టు మిషన్ నేర్చుకున్న వారిని ఉద్దేశించి మాట్లాడి సంతోషం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామ సర్పంచ్ ఏర్పుల కళ్యాణి కృష్ణ కి, ఉప సర్పంచ్ మల్లం శ్రీనివాస్ కి,వార్డు మెంబెర్స్ కి, ముఖ్యంగా 4వ వార్డు ప్రజలకు,మరియు మంచి మనసుతో కుట్టు మిషన్ నేర్చుకోవడానికి ఉచితంగా ముదిరాజ్ సంఘం కమ్యూనిటి హాల్ ఇచ్చిన సంఘం నాయకులకు గ్రామ పెద్దలందరికి మనస్ఫూర్తిగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,భువనగిరి సలాక్ పూర్ ధోర్కాస్ సంస్థ కుట్టు మిషన్ కేంద్రం వ్యవస్థాపకరాలు పిన్నింటి సరోజన రెడ్డి స్టాలిన్ మరియు 4 వార్డు మెంబెర్ పిన్నింటి రేఖ రత్నం సొంత ఖర్చులతో నిర్వహించిన ఈ కేంద్రం విజయవంతంగా నడిచిందని కుట్టు మిషన్ శిక్షణరాలు కొమ్ము లక్ష్మి కుట్టు శిక్షణకు వచ్చిన అందరికీ చాలా గొప్పగా నేర్పించడం జరిగింది. నేర్చుకున్న వాళ్లు అందరూ సంతోషం వ్యక్తపరిచి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపడం జరిగింది,. కుట్టు మిషన్ ముగింపు కార్యక్రమంలో శిక్షణరాలు కొమ్ము లక్ష్మికి పిన్నింటి రత్నం రేఖ సన్మానం చేసి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది .

# అధికారులు అప్రమత్తంగా ఉండి ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియను పర్యవేక్షణ చేయాలి

**– సరిపడా వాహనాలు సమకూర్చి ధాన్యం తరలింపునకు ఇబ్బందులు లేకుండా చూడాలి**

**– ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేయాలి**

**– జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**– ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్**

మేకార్తి దినపత్రిక మే -16 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

ధాన్యం సేకరణ ప్రక్రియలో నిమగ్నమైన అధికారులు అప్రమత్తంగా ఉండి క్షేత్ర స్థాయిలో కొనుగోళ్ళ ప్రక్రియ వేగవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని, ధాన్యం తరలింపు, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీలో జాప్యం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం, వాహనాల ద్వారా ధాన్యం తరలింపు, హమాలీల సంఖ్య పెంచి అన్ లోడింగ్ చేయడం, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ, రైతులకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై శనివారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ఆర్డీఓ లు, పౌర సరఫరాలు, వ్యవసాయ, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, రవాణా, మెప్మా, మార్కెటింగ్, మార్క్ ఫెడ్, కార్మిక శాఖ అధికారులు, అన్ని మండలాల ప్రత్యేకాధికారులు, తహసీల్దార్లు, ఏపీఎం లు, ప్యాక్స్ సెక్రటరీలతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తూకం వేయడం, తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు, గోదాములకు తరలించడంపై అధికారులు దృష్టి సారించి, క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోళ్ళ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుండి తూకం వేసిన ధాన్యం బస్తాలను తరలించేందుకు సరిపడా వాహనాలు అందుబాటులో ఉండేలా చూడాలని, వాహనాలు సమకూర్చకపోతే సంబంధిత కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో డిమాండ్ కు అనుగుణంగా వాహనాలు సమకూర్చాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం లోడింగ్ కోసం, మిల్లులు, అపరల్ పార్క్ లో ధాన్యం అన్ లోడింగ్ చేయడం కోసం హమాలీల కొరత లేకుండా చూడాలని, హమాలీల సంఖ్యను డిమాండ్ కు అనుగుణంగా పెంచి, ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. హమాలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ముఖ్యంగా రైతులకు ఇబ్బందులు కలగకుండా రైతుల నుండి సేకరించిన ధాన్యానికి



సంబంధించిన ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ జాప్యం చేయవద్దని ఆదేశించారు. ఏపీఎం లు ప్రత్యేకంగా దీనిపై దృష్టి సారించి తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలు, మిల్లుల వద్ద ఉన్న పరిస్థితులను పర్యవేక్షణ చేయడానికి కేటాయించిన రెవెన్యూ, ఇతర శాఖల సిబ్బంది సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలని, క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు లేకుండా, సజావుగా పూర్తి చేసేందుకు అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని, సెలవు రోజుల్లో సైతం అధికారులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

# మహిళల మరియు చిన్నారుల భద్రత – అవగాహన సదస్సు

వేములవాడ ఆర్ సి, మే 16, మేకార్తి దినపత్రిక ప్రతినిధి



చందుర్తి మండలం మరిగడ్డ గ్రామంలో ఉపాధి హామీ పని ప్రాంతానికి శనివారం వెళ్లి మహిళల పట్ల జరుగుతున్న అన్యాయాలు, నేరాలు తదితర వాటిపై అవగాహన కల్పించారు, పని ప్రాంతంలో లేదా ఏ ఇతర ప్రాంతంలోనైనా మహిళలను వేధించినట్లయితే 112 నెంబర్కు కాల్ చేయాలన్నారు, ఇంకా ఏమైనా అత్యవసర సమస్య ఉంటే చందుర్తి పోలీస్ స్టేషన్కు వచ్చి మహిళా పోలీస్ సిబ్బందికి తమ బాధను తెలుపవచ్చు అన్నారు, మహిళల భద్రతనే పోలీసుల ప్రథమా ప్రాదాన్యం అని కోరారు, శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఎల్లప్పుడూ పోలీసులు అందుబాటులో ఉంటారని తెలిపారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రవి, సిరివెన్నెల తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ మున్సిపల్ కమిషనర్‌గా లోకేష్

వేములవాడ, మే 16, మేకార్తి దినపత్రిక ప్రతినిధి

వేములవాడ పురపాలక సంఘం నూతన కమిషనర్‌గా లోకేష్ శనివారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ అధికారులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ పనిచేస్తానని తెలిపారు. గ్రూప్ వన్ లో మొదటిసారి పోస్టింగ్ రావడం అది కూడా వేములవాడ రాజన్న సన్నిధిలో చేయబోతుండడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.



# సామాన్య ప్రజల పైన భారాలు మోపితే సహించం.

**– పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దహనం.**
**– సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో డిమాండ్.**



మేకార్తి దినపత్రిక మే 16 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
శనివారం రోజున సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని చేర్యాల పాత బస్టాండ్ వద్దని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో, పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు మాట్లాడుతూ దేశంలో పెట్రోల్ డీజిల్ నిల్వలు అపారంగా ఉన్నాయని ధరలు పెంచబోమని ఎన్నికల ముందు కేంద్ర ప్రభుత్వం ప్రజలను నమ్మబలికిందని, కానీ నాలుగు రాష్ట్రాలు ఎన్నికలు ముయ్యగానే ధరలు పెంచిందని దీనివల్ల నిత్యవసర వస్తువుల ధరలు కూడా పెరిగే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పెరిగిన ధరల వల్ల దేశ ప్రజలపై నెలకు 3600 కోట్లు సంవత్సరానికి 40 వేల కోట్లు భారం పడుతుందని అంతేకాకుండా బియ్యం పప్పు నూనెలు, కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతాయని దీని ద్వారా మరో 40 వేలకోట్ల భారం ప్రజలపై పడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. భారత విదేశాంగ విధానం అమెరికా కబంధ హస్తాలలో చిక్కుకుందని రష్యా ఇరాందేశాలు తక్కువ ధరకే చమరిస్తామన్న అమెరికా భయంతో మోడీ ప్రభుత్వం వెనుకడుగు వేస్తూ ఇది దేశ ప్రజలను తీవ్ర నష్టం కలిగిస్తుందని బిజెపి ప్రభుత్వ విధానాలు దేశాన్ని సంక్షోభం వైపు తీసుకెళ్తున్నాయని డాలర్ తో రూపాయి మారకం విలువ ఎన్నడూ లేనివిధంగా 96 పడిపోవడం దేశ ఆర్థిక వ్యవస్థకు సంకేతమని కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాయడం మానేసి పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని లేనియెడల ప్రజా పోరాటాలు తీవ్రతరం చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు పోలోజు శ్రీహరి, అందాల నర్సిరెడ్డి, ముత్యాల ప్రభాకర్, ఇప్పకాల శోభ, రాళ్ల బండి భాస్కర్, ఆముదాల రంజిత్ రెడ్డి, బోయిని మల్లేశం, తుప్పతిరాజు, చెదిరి మల్లయ్య, నూర్ బి, బావల్లపల్లి రామ, ఎల్లవ్వ, బియ్య సిద్ధులు, కాటంరాములు, బుట్టి మల్లయ్య, ఔషర్ల అశోక్, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేసిన సర్పంచ్

**– చొక్కారావు పల్లె సర్పంచ్ అరు కాంతం గోపాల్ రెడ్డి**
**– ఎండ తీవ్రత దృష్ట్యా జాగ్రత్తలు పాటించాలని సూచనలు**

మేకార్తి దినపత్రిక (మే 16) గన్నేరువరం మండల ప్రతినిధి



గన్నేరువరం మండలంలోని చొక్కారావు పల్లె గ్రామంలో ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ అరుకాంతం గోపాల్ రెడ్డి ఉప సర్పంచ్ జైపాల్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలకు సర్పంచ్ అరుకాంతం గోపాల్ రెడ్డి మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ పనిచేసే సమయంలో ఎండకు సంబంధించిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని మంచినీళ్లు ఎక్కువగా తాగాలని తెలిపారు. పని ప్రదేశాల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

**– లేదంటే ప్రధాని నరేంద్ర మోదీ రాజీనామా చెయ్యాలని బిజెపి ప్రభుత్వాన్ని**
**– హెచ్చరించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ళ బాల్ రెడ్డి.**



మేకార్తి దినపత్రిక మే 16 ముస్తాబాద్
దేశంలో నాలుగు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యే వరకు అందరూ ఊహించిన విధంగా పెట్రోల్ డీజిల్ పెంచకుండా ఆపారు.ఎన్నికలు పూర్తికాగానే ముఖ్యమంత్రుల ప్రమాణ స్వీకారం కూడా కాకముందే దేశ ప్రజలకు ముఖ్యంగా తెలంగాణ ప్రజలకు పెట్రోల్ ధరలు పెంచి మరోసారి అన్యాయం చేసింది.కిషన్ రెడ్డి ,బండి సంజయ్ పెట్రోల్ ధరలు పెరగవని చాలాసార్లు ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు..నరేంద్ర మోదీ ప్రభుత్వం పెట్రోల్ ధరలు పెంచింది.గతంలో యూపిఎ ప్రభుత్వం నయా పైసా పెంచక ముందే గుజరాత్ ముఖ్యమంత్రి గా ఉన్న నరేంద్ర మోదీ అపహాస్యం చేసే విధంగా వ్యవహరిస్తుండే ..మూడు రోజుల క్రితం హైదరాబాద్ పర్యటన లో పెట్రోల్ ,డీజిల్ తక్కువ వాడండి బంగారం కొనవద్దు, నూనె తక్కువ వాడాలి అన్నప్పుడే అనుమానం వచ్చింది నడ్డి విరవపోతున్నారు అని ఆరు నెలల స్టాక్ ఉందని చెప్పారు..యుద్ధం కారణం చూపుతున్నారు..యుద్ధం ఈరోజు రాలేదు..ఎప్పటి నుండో ఉంది.పెట్రోల్ డీజిల్ ధరల పై కాంగ్రెస్ పార్టీ అందరం కలిసి వ్యతిరేకిస్తున్నాం.పెట్రోల్ ధరలపై బీజేపీ నేతలు స్పందించి ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు, జిల్లా ఉపాధ్యక్షులు కొండం రాజిరెడ్డి,మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్,ఆరుట్ల మహేష్, శీల ప్రశాంత్, ఉచ్చిడి బాల్రెడ్డి,తలారి నరసయ్య, గురు బాబు,మామిండ్ల ఆంజనేయులు, తుపాకుల శ్రీనివాస్, సద్ది మధు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ శ్రీ నగరేశ్వర స్వామి ఆలయంలో నిత్య చండీ హోమాలు భక్తుల విశేష స్పందన



వేములవాడ, మే 16, మేకార్తి దినపత్రిక ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ నగరేశ్వర స్వామి ఆలయం లో నిత్య చండీ హోమాలను ఆలయ అధికారులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు ఈ హోమ కార్యక్రమాలు వైదిక పండితుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి.చండీ హోమంలో పాల్గొనదలచిన భక్తులకు ఆలయ తరఫునే పూజా సామాగ్రిని అందజేస్తున్నారు. ఒక్క టికెట్‌పై ఇద్దరు భక్తులను హోమ పూజలో కూర్చోబెడుతున్నారు. ఈ హోమానికి టికెట్ ధర రూ.1516గా నిర్ణయించారు.దుర్గామాత అనుగ్రహం కోసం నిర్వహించే చండీ హోమం ఎంతో పవిత్రమైనదిగా భావిస్తారు. ఈ హోమం ద్వారా కుటుంబ శాంతి, ఆరోగ్యం, ఐశ్వర్యం కలుగుతాయని భక్తుల విశ్వాసం. అలాగే గ్రహదోషాలు, అడ్డంకులు తొలగి సకల శుభఫలితాలు సిద్ధిస్తాయని పురాణాలు పేర్కొంటున్నాయి.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని చండీ హోమాలు నిర్వహించుకొని తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోతూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంటోంది.

# వేములవాడ రూరల్ మండలంలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించిన రూరల్ బిజెపి నాయకులు





వేములవాడ, మే 16, మేకార్తి దినపత్రిక ప్రతినిధి
వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని రూరల్ బిజెపి అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి సందర్శించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యాసంగి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి నెల రోజులు అవుతున్నప్పటికీ వడ్ల కొనుగోలు లో జరుగుతున్న జాప్యం వల్ల మరి ముఖ్యంగా కాంట వేసే సమయంలో రెండున్నర కిలోలు తరుగు తీయడం వల్ల రైతుల నష్టపోతున్నారని తరుగు లేకుండా వడ్లు కొనుగోలు చేయాలన్నారు. లారీలకు బస్తాకు రెండు రూపాయలు అదనంగా రైతు వద్ద నుంచి తీసుకుంటున్నారు. మరోపక్క మిల్లర్లు కూడా తరుగును తీయడం వల్ల రైతు తీవ్రంగా నష్టపోతున్నాడని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు గత ఎలక్షన్లలో స్థానిక ఎమ్మెల్యే గారు ఇచ్చిన వాగ్దానం ప్రకారం తరుగు లేకుండా వడ్లను కొనుగోలు చేసి రైతుకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తోట శేఖర్ కార్యదర్శి గుమ్మడి శ్రీనివాస్ బూత్ అధ్యక్షులు మారం రాజేందర్ ఆది జలంధర్ నల్ల వెంకటరెడ్డి సాగర్ల నరేష్ గోపు రమేష్ సుంక దివాకర్ బిజెపి నాయకులు గ్రామాల రైతులు పాల్గొన్నారు గ్రామల రైతులు పాల్గొన్నారు.

# మహిళల మరియు చిన్నారుల భద్రత – అవగాహన సదస్సు



వేములవాడ ఆర్ సి, మే 16, మేకార్తి దినపత్రిక ప్రతినిధి
చందుర్తి మండలం మరిగడ్డ గ్రామంలో ఉపాధి హామీ పని ప్రాంతానికి శనివారం వెళ్లి మహిళల పట్ల జరుగుతున్న అన్యాయాలు, నేరాలు తదితర వాటిపై అవగాహన కల్పించారు, పని ప్రాంతంలో లేదా ఏ ఇతర ప్రాంతంలోనైనా మహిళలను వేధించినట్లయితే 112 నెంబర్కు కాల్ చేయాలన్నారు, ఇంకా ఏమైనా అత్యవసర సమస్య ఉంటే చందుర్తి పోలీస్ స్టేషన్కు వచ్చి మహిళా పోలీస్ సిబ్బందికి తమ బాధను తెలుపవచ్చు అన్నారు, మహిళల భద్రతనే పోలీసుల ప్రథమా ప్రాదాన్యం అని కోరారు, శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఎల్లప్పుడూ పోలీసులు అందుబాటులో ఉంటారని తెలిపారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రవి, సిరివెన్నెల తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సరఫరా, వినియోగాన్ని అరికట్టడమే లక్ష్యంగా నార్కోటిక్ జాగిలాలతో విస్తృత తనిఖీలు.



మేకార్తి దినపత్రిక, మే 16 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి
జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు ఈరోజు నార్కోటిక్ డాగ్ సహాయంతో సిరిసిల్ల, తంగళ్లపల్లి ప్రాంతాల్లోని కిరాణా, పాన్ షాప్‌లతో పాటు బస్టాండ్ పరిసరాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ....జిల్లాలో గంజాయి సరఫరా,వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. అందులో భాగంగానే పాన్ షాప్‌లు, కిరాణా దుకాణాలు, బస్టాండ్ ప్రాంతాల్లో నార్కోటిక్ జాగిలాలతో తరచూ విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో వినూత్న కార్యక్రమాల ద్వారా ప్రజలకు,యువతకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఎవరైనా వ్యక్తుల వద్ద, పాన్ షాప్‌లు, కిరాణా దుకాణాలు లేదా ఇతర షాపుల్లో ప్రభుత్వం నిషేధించిన గంజాయి, మత్తు పదార్థాలు నిల్వ ఉంచినా లేదా విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100/112 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ప్రజల సహకారంతోనే మత్తు పదార్థాల నిర్మూలన, భద్రతా చర్యలు మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని అధికారులు పేర్కొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీకళాశాలలోప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా హెల్త్ క్యాంప్ మరియు విద్యార్థులకు పీజీ స్టడీ మెటీరియల్ అందజేత

ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో

మేకార్తి దినపత్రిక మే 16 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఈరోజు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో విద్యా వారోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ అభిషేక్ గారి ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీమతి విజయలక్ష్మి గారి అధ్యక్షతన డిగ్రీ మరియు పీజీ కాలేజీలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు కె .విజయ ఏఎన్ఎం , ఆశా వర్కర్లు .రాణి,. సుజాత లహరి కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థులకు అవసరమైన బీపీ మరియు షుగర్ చెకప్ లు చేసి వివిధ మాత్రలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ హాస్పిటల్ సిబ్బందిని అభినందించారు. అనంతరం కళాశాలలోని వివిధ సబ్జెక్టులకు సంబంధించి పీజీ ఎంట్రన్స్ కు సంబంధించిన స్టడీ మెటీరియల్ కళాశాలలో డిగ్రీ పూర్తయిన విద్యార్థులకు అందజేయడం జరిగింది విద్యార్థులు ఇచ్చిన స్టడీ మెటీరియల్ ను సద్వినియోగపరచుకొని యూనివర్సిటీలో మంచి ర్యాంకు సాధించి అడ్మిషన్ పొందాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. ఎం ప్రభాకర్, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్. వై. ఆంజనేయులు, ఎన్ఎస్ఎస్. పి ఓ పాక ధర్మపురి, టి ఏ ఎస్ కె కోఆర్డినేటర్ డాక్టర్. జె. శ్రావణ్, స్కాలర్షిప్ కోఆర్డినేటర్ డాక్టర్. ఎన్ ఆదివిష్ణువు, డబ్ల్యూ ఈసీ కోఆర్డినేటర్ వి. వాణి, డాక్టర్. కె.వి. బిక్షమయ్య,మనోహర్, సూచరణ్, కృష్ణ ప్రసాద్, మహేష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, శంకర్ తదితర అధ్యాపకులు అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## వేములవాడ శ్రీ నగరేశ్వర స్వామి ఆలయంలో నిత్య చండీ హోమాలు -- భక్తుల విశేష స్పందన



వేములవాడ, మే 16, మేకార్తి దినపత్రిక ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ నగరేశ్వర స్వామి ఆలయం లో నిత్య చండీ హోమాలను ఆలయ అధికారులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు ఈ హోమ కార్యక్రమాలు వైదిక పండితుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి.చండీ హోమంలో పాల్గొనదలచిన భక్తులకు ఆలయ తరఫునే పూజా సామాగ్రిని అందజేస్తున్నారు. ఒక్క టికెట్‌పై ఇద్దరు భక్తులను హోమ పూజలో కూర్చోబెడుతున్నారు. ఈ హోమానికి టికెట్ ధర రూ.1516గా నిర్ణయించారు.దుర్గామాత అనుగ్రహం కోసం నిర్వహించే చండీ హోమం ఎంతో పవిత్రమైనదిగా భావిస్తారు. ఈ హోమం ద్వారా కుటుంబ శాంతి, ఆరోగ్యం, ఐశ్వర్యం కలుగుతాయని భక్తుల విశ్వాసం. అలాగే గ్రహదోషాలు, అడ్డంకులు తొలగి సకల శుభఫలితాలు సిద్ధిస్తాయని పురాణాలు పేర్కొంటున్నాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని చండీ హోమాలు నిర్వహించుకొని తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోతూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంటోంది.

# దేవాదుల సమీక్షలో జనగామ సమస్యలు ప్రస్తావించిన ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి.

- జనగామ సాగునీటి సమస్యలను మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే.
- చెక్‌డ్యామ్‌ల నిర్మాణ ప్రతిపాదనలతో పాటు పెండింగ్ పనులపై వినతి.
- అసంపూర్తి కాలువ పనులు పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరిన పల్లా.
- భూసేకరణ పరిహారం వెంటనే విడుదల చేయాలని డిమాండ్.
- చివరి ఆయకట్టుకు గోదావరి నీరు అందించాలని విజ్ఞప్తి.
- బొమ్మకూరు కుడి కాలువ సమస్య పరిష్కరించాలని వినతి.
- అడ్డంకులు తొలగించి పనులు పూర్తి చేస్తామని మంత్రి హామీ.
- రైతుల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తా:
- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి.



మేకార్తి దినపత్రిక మే 16 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

రాష్ట్ర సచివాలయంలో శనివారం నిర్వహించిన దేవాదుల ప్రాజెక్టు పురోగతి సమీక్షా సమావేశంలో జనగామ నియోజకవర్గానికి సంబంధిం చిన సాగునీటి సమస్యలను ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రులు దనసరి అనసూయ సీతక్క, పొన్నం ప్రభాకర్ తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ప్రజాప్రతి నిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దేవాదుల ప్రాజెక్టు పనుల పురోగతి, పెండింగ్ అంశాలు, రైతులకు నీటి సరఫరా పరిస్థితు లపై సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ నియోజ కవర్గానికి సంబంధించిన సాగునీటి అవసరాలు, భూసేకరణ సమస్య లు, కాలువల నిర్మాణంలో జాప్యం, చివరి ఆయకట్టుకు నీటి అందుబా టువంటి అంశాలపై సమగ్ర వినతిపత్రాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి అందజేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

### -అసంపూర్తి కాలువ పనులు పూర్తి చేయాలని డిమాండ్:

దేవాదుల ప్రాజెక్టు ఫేజ్-3 పరిధిలోని ప్యాకేజీ-8 కింద ఉన్న తపాస్‌పల్లి, కన్నెబోయినగూడెం రిజర్వాయర్ల పరిధిలో కాలువల నిర్మాణ పనులు చాలా కాలంగా నిలిచిపోయాయని ఎమ్మెల్యే ప్రస్తావించారు. పనులు ఆగిపోవడంతో వందలాది ఎకరాలు సాగునీరు లేక రైతులు ఇబ్బందు లు పడుతున్నారని తెలిపారు. పనులను తక్షణమే పునఃప్రారంభించి నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని అధికారులను కోరారు.

### -భూసేకరణ పరిహారం వెంటనే విడుదల చేయాలి:

కాలువలు, రిజర్వాయర్ల నిర్మాణం కోసం భూములు ఇచ్చిన రైతులకు ఇప్పటికీ పూర్తి స్థాయిలో భూసేకరణ పరిహారం అందలేదని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. నిధుల విడుదలలో జాప్యం వల్ల రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. పెండింగ్ పరిహారం మొత్తాన్ని వెంటనే విడు దల చేసి బాధిత రైతులకు చెల్లించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

### -చివరి ఎకరా వరకు గోదావరి నీరు అందించాలి:

జనగామ ప్రాంతంలోని ప్రతి గ్రామానికి, ముఖ్యంగా చివరి ఆయక ట్టులోని భూములకు కూడా గోదావరి నీరు చేరేలా పంపిణీ కాల్వల పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరారు. మధ్యలో పనులు నిలిచిపో వడం వల్ల కొంత ప్రాంతానికే నీరు చేరుతోందని, చివరి ప్రాంత రైతులు నష్టపోతున్నారని వివరించారు. ఈ సమస్య ను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు.

### -బొమ్మకూరు కుడి కాలువ సమస్య పరిష్కరించాలి:

నియోజకవర్గంలోని కొన్ని గ్రామాల్లో బొమ్మకూరు కుడి కాలువ ద్వారా సాగునీరు సక్రమంగా అందడం లేదని ఎమ్మెల్యే సమావేశంలో ప్రస్తావిం చారు. కాలువలో సాంకేతిక లోపాలు, నిర్వహణ సమస్యల కారణంగా రైతులకు నష్టం జరుగుతోందని తెలిపారు. దీనిపై ప్రత్యేక పరిశీలన చేసి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

### -చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి ప్రతిపాదనలు:

జనగామ నియోజకవర్గంలో సాగునీటి వనరుల అభివృద్ధి, భూగర్భ జలాల పెంపు కోసం పలు చెక్‌డ్యామ్‌ల నిర్మాణ ప్రతిపాదనలను ఎమ్మె ల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.లింగాపూర్ పెద్దవాగుపై చెక్‌డ్యామ్ పునరుద్ధరణకు రూ.3.39 కోట్ల ప్రతిపాదనను మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.అలాగే కొత్త దొమ్మాట గ్రామంలో కొత్త చెక్‌డ్యామ్ నిర్మాణానికి రూ.2.80 కోట్లు, ధూల్మిట్ట సమీపంలో మరో చెక్‌డ్యామ్ నిర్మాణానికి రూ.4.26 కోట్లు గతంలోనే మంజూరయ్యాయని, అయినప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రస్తావించారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. ఈ పనులు పూర్తైతే సాగునీరు, తాగునీటి సమస్యలు తగ్గడంతో పాటు భూగర్భ జలాలు పెరిగి రైతులకు దీర్ఘకాల ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.

### -సానుకూలంగా స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి:

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి లేవనెత్తిన అంశాలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ప్యాకేజీల వారీగా పెండింగ్ పనులపై సమీక్ష నిర్వహించి అడ్డంకులను తొలగిస్తామని చెప్పారు. భూసేకరణ పరిహారం విడుదలకు అవసరమైన చర్యలు తీసుకుంటా మని, అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సాగునీరు అందేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కాగా చెక్ డ్యామ్ ప్రతిపాదనలపై సాంకేతిక పరిశీలన పూర్తి చేసి అవసరమైన చర్యలు చేపడతామని అధికారులను ఆదేశించారు.

### -రైతుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుంది: ఎమ్మెల్యే పల్లా

జనగామ నియోజకవర్గ రైతులకు సాగునీరు అందించడం తన ప్రాధా న్య కర్తవ్యమని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా ప్రతి గ్రామానికి, ప్రతి రైతు పొలానికి నీరు చేరే వరకు తన పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. భూములు కోల్పోయిన రైతులకు న్యాయం జరగాలని, పెండింగ్ పరిహారం వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అవసరమైన ప్రతి అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ పరిష్కారం సాధిస్తామని స్పష్టం చేశారు. జనగామ రైతుల హక్కుల కోసం ఎప్పటికీ అండగా ఉంటానని స్పష్టం చేశారు.

# వరి ధాన్యంతో వెళ్తున్న లారీ డ్రైవర్ పై దాడి

- లారీ యూనియన్ వారు తాసిల్దార్ ఆఫీస్ ముందు నిరసన.
- లారీ యూనియన్ అధ్యక్షులు. పల్లపు నర్సయ్య

మేకార్తి దినపత్రిక మే 16 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం తాసిల్దార్ కార్యాలయం ముందు లారీ డ్రైవర్ పై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని లారీ యూనియన్ అధ్యక్షులు నిరసన తెలిపారు , వారు మాట్లాడుతూ గంభీరావుపేట మండలం కేంద్రంలోని, పెద్దమ్మ స్టేజి నుండి పల్లపు రాజు అనే డ్రైవర్ లారీ వరి ధాన్యం నింపుకొని గంభీరావుపేటకు వస్తుండగా మండల కేంద్రంలో కొందరు వ్యక్తులు వైరు తాకుతున్నాయని, లారీ డ్రైవర్ లారీ ఆపుకొని కరెంటు వైర్లు,సరి చేస్తుండగా, కొందరు వ్యక్తులు అతనిపై దాడి చేశారని ఆరోపించారు, అతనిపైదాడి చేసిన వ్యక్తుల్ని కఠినంగా శిక్షించాలని కోరారు, లారీ యూనియన్ అధ్యక్షులు మాట్లాడుతూ, రైతుల కొరకు నిరంతరం కష్టం చేస్తూ రవాణా చేసే లారీ డ్రైవర్ పై దాడి చేయడంపై యూనియన్ తరపున దాడి చేసిన వ్యక్తులపై కఠినంగా శిక్షించాలని అధికారులను కోరామని, స్థానిక పోలీస్ స్టేషన్లో, తాసిల్దార్ కార్యాలయంలో, ఫిర్యాదు, చేశామని తెలిపారు, లారీ డ్రైవర్ పై దాడి చేసిన వ్యక్తులను కేసులు నమోదు చేయాలని లేనియెడల లారీ రవాణా బంద్ నిర్వహిస్తామని వారు కోరారు వీరితోపాటులారీ



యూనియన్ అధ్యక్షులు.. వల్లపు నరసయ్య. లింగన్నపేట అధ్యక్షులు. కూరాకుల ప్రభాకర్. ఎల్లారెడ్డిపేట అధ్యక్షులు. రాగట్లపల్లి సత్. నాయక స్వామి. బాలరాజు. రాజం, ప్రభాకర్, రాజిరెడ్డి, అశోక్, బాజిత్, రాజిరెడ్డి, రైతులు పాల్గొన్నారు



# రాబోయే 2-3 వారాల్లో పెట్రోల్ ధరపై రూ.10 పెంపు..?

మేకార్తి దినపత్రిక మే ప్రతినిధి

దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. లీటరు పెట్రోల్, డీజిల్‌పై సగటున రూ.3 పెంచుతూ శుక్రవారం ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. అయితే భవిష్యత్తులో ఈ ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు.

# రైతు కన్నీరు పెడితే ప్రభుత్వానికి నూకలు చెల్లినట్లే!

-దేశానికి అన్నం పెట్టే రైతు.. పోలీసుల కాళ్లు మొక్కాలా?
-అన్నదాతలతో కాళ్ల బేరమా?
-పంట కొనమంటే లాఠీలా? చేతకాని ప్రభుత్వం దిగిపోవాలి.
-రైతులను అణచివేస్తే సహించం...ప్రభుత్వాన్ని పరుగెత్తించి మరీ వడ్ల గింజ కొనిపిస్తాం!
-పోలీసుల కాళ్లపై పడ్డ రైతులు.. గుండె తరుక్కుపోతోందన్న డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి
-ప్రజా ప్రభుత్వమా? రైతులను పీడించే ప్రభుత్వమా?
-రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల్లో ఇదే పరిస్థితి
-వెంటనే ప్రభుత్వం స్పందించాలి
-వడ్లకొండ ఘటనపై మండిపడ్డ జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి.

మేకార్తి దినపత్రిక మే 16 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

జనగామ జిల్లా కేంద్రంలోని వడ్లకొండ గ్రామంలో రైతులు ఎదుర్కొంటు న్న ఇబ్బందులపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు తమ పంటను కొనుగోలు చేయాలని పోలీసుల కాళ్లపై పడి వేడుకుంటున్న దృశ్యాలు బాధాకరమని జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. వడ్లకొండ గ్రామంలో అన్నదాతలు తమ పండిం చిన పంటను అమ్ముకోవడానికి ఇంత దుస్థితికి చేరుకోవడం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా వారిని ఇబ్బందులకు గురిచేయడం దారుణమని విమర్శించారు.



**- పోలీసులతో అణచివేత సరికాదు:**

రెక్కలముక్కలు చేసుకుని పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులు రోడ్లపైకి వస్తే వారి సమస్య పరిష్కరించాల్సింది పోయి పోలీసులను పంపించి అణచివేయడం ఏ ప్రభుత్వ ధోరణి అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రైతులను అడ్డుకోవడం అన్యాయమని మండిపడ్డారు.

**-మాటిచ్చి తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం:**

అధికారంలోకి వస్తే వరి ధాన్యానికి బోనస్ ఇస్తామని, ప్రతి గింజను కొనుగోలు చేస్తామని హామీలు ఇచ్చిన పాలకులు ఇప్పుడు కొనుగోలు కేంద్రాల్లో సరైన చర్యలు తీసుకోకపోవడం రైతులపై మోసం చేసినట్టేనని ఎమ్మెల్యే అన్నారు. రైతు పండించిన పంటను కొనలేని ప్రభుత్వం అధికారంలో ఉండటానికి అర్హత లేదని సూటిగా విమర్శించారు.

**-అన్నదాతల కాళ్ల బేరమా?:**

దేశానికి అన్నం పెట్టే రైతు ఈరోజు తనే పండించిన పంటను కొనుగోలు చేయమని అధికారుల, పోలీసుల కాళ్లు మొక్కే పరిస్థితి రావడం అత్యంత దురదృష్టకరమని ఎమ్మెల్యే పల్లా పేర్కొన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమా లేక రైతులను పీడించే ప్రభుత్వమా అని ప్రశ్నించారు.

**- రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల్లో ఇదే పరిస్థితి:**

ఎక్కడ చూసినా ఏ కొనుగోలు కేంద్రంలోనూ బస్తాలు అందుబాటులో లేవు. వడ్లు కొనుగోలు సక్రమంగా జరగడం లేదు. ఇప్పటికే లిఫ్ట్ చేసిన ధాన్యాన్ని కూడా ఆన్‌లోడ్ చేయకుండా నిల్వ ఉంచుతున్నారు. ధాన్యం దించేందుకు కూలీల సమస్య తీవ్రంగా ఉంది. కేవలం వడ్లకొండ గ్రామమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అన్ని కొనుగోలు కేంద్రాల్లో ఇదే పరిస్థితి నెలకొన్నదని ఎమ్మెల్యే పల్లా పేర్కొన్నారు.రైతులు పండించిన పంట కొనుగోలు కాక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం తక్షణమే అత్యవసర చర్యలు తీసుకుని వడ్లు కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.

# నేరాలకు చెక్... రౌడీ షీటర్లకు పోలీసుల అల్టిమేటం

- ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కఠిన హెచ్చరిక
- మంచి ప్రవర్తన బాండ్‌కు చర్యలు... ఉల్లంఘిస్తే రూ.2 లక్షల బాండ్ అమలు

మేకార్తి దినపత్రిక




ఆత్మకూరు మండలంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు కఠిన చర్యలకు శ్రీకారం చుట్టారు. జిల్లాలో నేర కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ఆత్మకూరు పోలీసులు రౌడీ షీటర్లపై ఉక్కుపాదం మోపారు. ఈ నేపథ్యంలో రౌడీ షీటర్లు జిన్నా వెంకట రమణ రెడ్డి, అర్షం బాలకృష్ణ, పెర్మండ్ల బిక్షపతిని గురువారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌కు పిలిపించిన పోలీసులు, భవిష్యత్తులో ఎలాంటి నేర కార్యకలాపాల్లో పాల్గొనరాదని తీవ్రంగా హెచ్చరించారు. ప్రజల్లో భయాందోళనలు సృష్టించే చర్యలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలాగే, మంచి ప్రవర్తన కోసం ఆరు నెలల పాటు బాండ్ ఓవర్ ప్రొసీడింగ్స్ చేపట్టాలని ఆత్మకూరు తహసీల్దార్‌కు రిక్విజిషన్ పంపినట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన పక్షంలో ఒక్కొక్కరిపై రూ.2 లక్షల బాండ్ అమలు చేస్తామని హెచ్చరించారు. నేరాల నియంత్రణలో భాగంగా పోలీసుల ఈ చర్యలు మండలంలో చర్చనీయాంశంగా మారాయి.

# ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- ప్రతి ఇంటికి బీఎల్‌వో చేరుకొని పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలి
- ఏ నిజమైన ఓటరు ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలి
- రాజకీయ పార్టీలతో నిరంతర సమన్వయం కొనసాగించాలి

మేకార్తి దినపత్రిక మే-16: రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల నమోదు అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ కార్యక్రమం, మ్యాపింగ్ పురోగతిని సమీక్షించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు..ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారులు తమ బృందాలను సమన్వయం చేసుకుని మ్యాపింగ్ ప్రక్రియను




వేగవంతం చేయాలని ఆదేశించారు. రాష్ట్రానికి సంబంధించిన ఎస్ఐఆర్ షెడ్యూల్ ప్రకారం జూన్ 15 నుండి 24 వరకు సన్నాహక చర్యలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కాలంలో బీఎల్‌వోలు, ఎన్నికల సిబ్బందికి ఎస్ఐఆర్‌పై పూర్తి స్థాయి శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు.ప్రతి బీఎల్‌వోకు ఎస్ఐఆర్ నిబంధనలు, విధివిధానాలు, ఫీల్డ్ వెరిఫికేషన్ విధానం, ఫారాల నిర్వహణపై పూర్తి అవగాహన, పట్టు ఉండేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శిక్షణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.జూన్ 24 నుంచి జూలై 25 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తిస్థాయిలో ధృవీకరించాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి అర్హ ఓటరిని గుర్తించి జాబితాలో చేర్చాలని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. ముసాయిదా జాబితా ప్రచురణ అనంతరం ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, కొత్త క్లెయిమ్‌లు, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి మాత్రమే నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తుపై ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించాలని, ఎటువంటి ఫిర్యాదును నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ జరుగుతుందని, సెప్టెంబర్ 28 వరకు వాటి పరిష్కార ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితాను అక్టోబర్ 1న ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు.ప్రజలకు తమ ప్రాంతంలోని బీఎల్‌ఓ ఎవరో తెలిసేలా, వారి పేరు, మొబైల్ నంబర్, పోలింగ్ కేంద్రం వివరాల గురించి చర్యలు తీసుకోవాలని, విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు.ఫారం-6, 7, 8 ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు.ప్రతి బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తూ, సమావేశాల మినిట్స్‌ను భద్రపరచాలని సూచించారు.

# మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా గోపాల్ ఏకగ్రీవ ఎన్నిక



మేకార్తి దినపత్రిక

పెద్దమందడి మండలం దొడగుంటపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా జంగం గోపాల్ తండ్రి చెన్నప్ప,ఉపాధ్యక్షుడిగా బూసని శ్రీకాంత్ తండ్రి ఆంజనేయులు, కార్యదర్శిగా ఎ కృష్ణయ్య తండ్రి బాలయ్య,కోశాధికారిగా నందమోని వెంకటయ్య ం/శీ కరెన్నలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా సహకార సంఘం ఎన్నికల అధికారి కవిత ఆధ్వర్యంలో శుక్రవారం దొడగుంటపల్లి గ్రామంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘ భవనంలో ఎన్నికలు నిర్వహించారు.అనంత ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షుడికి నియామక పత్రాన్ని అందజేశారు.కార్యక్రమంలో సహకార సంఘం సభ్యులు నాగన్న, నందమోని తిరుపతయ్య, జంగం పెద్ద నాగరాజు, జంగం చిన్న గోపాల్, ఆంజనేయులు, బి ఆంజనేయులు, దండు చిన్న రాములు, దండు చెన్నారాయుడు, దండు పెద్ద కురుమన్న, టైలర్ కురుమయ్య, రాజశేఖర్, తోకల సైదులు, బి శ్రీనివాసులు, బి సైదులు, డి కృష్ణ, జంగం నాగరాజు, జేబి రాములు, సంఘం సభ్యులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# రేషన్ డీలర్ల కమిషన్ విడుదల చేయాలని కమిషనర్ ని కోరిన తెలంగాణ డీలర్ల సమాఖ్య అధ్యక్షులు దొమ్మాటి రవీందర్.

మేకార్తి దినపత్రిక మే 16 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



అఖిల తెలంగాణ రేషన్ డీలర్ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు దొమ్మాటి రవీందర్ మరియు కార్యవర్గం కలిసి తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై శాఖ కమిషనర్ ని కలిసి మూడు నెలలకు సంబంధించిన రేషన్ డీలర్ల కమిషన్ కేంద్ర రాష్ట్రాలకు సంబంధించిన కమిషన్ సత్వరమే విడుదల చేసి మమ్మల్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ముఖ్యంగా గత ప్రభుత్వంలో కేంద్ర రాష్ట్రాలకు సంబంధించిన కమిషన్ ఒకేసారి డీలర్ల అకౌంట్లో జమ అయ్యేది. కానీ ఇప్పుడు అలా కాకుండా కేంద్రానికి సంబంధించిన కమిషన్ ఒకసారి రాష్ట్రానికి సంబంధించిన కమిషన్ ఒకసారి వేరువేరుగా పడుతున్నందున రెండేసి మార్లు ఎమ్మార్వో కార్యాలయాల నుండి డిసిఎస్ఓ కార్యాలయాల వరకు జాబితాను వేరువేరుగా పంపించడంలో చాలా సమస్య లు ఉత్పన్నమై సకాలంలో డబ్బులు అందడం లేదు కాబట్టి వాటిని నివారించి సత్వరమే ఒకే దఫాలో కమిషన్ వచ్చేటట్టుగా చూడాలని కోరడం జరిగింది. అదేవిధంగా ఆహార భద్రతల చట్టం ప్రకారం గోదాముల నుండి బియ్యం రేషన్ దుకాణాల వరకు ఉచితంగా అమాలి చార్జీలు లేకుండా దిగుమతి చేయాలని 2016 ఆహార భద్రత చట్టంలో పేర్కొన్నప్పటికీ దానిని అమలు చేయడం లేదు పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల ఉచిత దిగుమతి అమాలి జీవో ను అమలుపరుస్తున్నారు అని వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి ప్రభుత్వంతో చర్చిస్తామని తెలియజేశారు తదుపరి అఖిల తెలంగాణ రేషన్ డీలర్ సమైక్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు ని కలిసి రేషన్ డీలర్లకు సంబంధించిన పలు అంశాలను అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి వచ్చే విధంగా రెండుసార్లు చర్చించినందుకు వారి వారి కార్యాలయానికి వెళ్లి సాధ్యమైనంత తొందరలో డీలర్ల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మా సమస్యలను పరిష్కరించాలని కూనమునేని సాంబశివరావు కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు ప్రసాద్ గౌడ్ ఉపాధ్యక్షులు వీరేశం అధికార ప్రతినిధి శంకర్ దీప్లా నాయక్ కోశాధికారి గందె శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు పాల్గొనడం జరిగింది

# గోవులను అక్రమంగా తరలిస్తే శిక్ష తప్పదు

పెబ్బేర్ ఎస్ఐ వెంకటేశ్వర్ గౌడ్

మేకార్తి దినపత్రిక

పెబ్బేరు మండల పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా గోవులు,దూడలు ఇతర పశువులను అక్రమంగా అమ్మడం, కొనుగోలు చేయడం అనుమతి లేకుండా తరలించడం తెలంగాణ గోవధ నిషేధం పశు సంరక్షణ చట్టం, 1977 ప్రకారం చట్టరీత్యా నేరమని ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి గోవుల అక్రమ రవాణా,వధ లేదా విక్రయాలకు పాల్పడిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. పశువులను తరలించే వారు తప్పనిసరిగా సంబంధిత అనుమతి పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. బక్రీద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక పోలీస్ బందోబస్తు,వాహన తనిఖీలు రాత్రి గస్తీ నిర్వహించబడతాయని తెలిపారు.ప్రజలు శాంతి భద్రతలను కాపాడుతూ పరస్పర మత సామరస్యాన్ని పాటించాలని, అందించాలని పెబ్బేరు ఎస్ఐ వెంకటేశ్వర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com